




ఆ గది గోడలు తెల్లగా ఉన్నాయి.

మెల్లిగా, మెత్తగా, తిరుగుతున్న సీలింగ్ ఫాను తెల్లగా ఉంది.

డబుల్ కాట్ మీదున్న దుప్పటి తెల్లగా ఉంది. పక్కస్టూలుపై తెల్ల సాసరులో నిలబడ్డ పాల గ్లాసు తెల్లగా ఉంది. పక్కమీద మల్లెపూలు తెల్లగా ఉన్నాయి. కిటికీలోంచి పడుతున్న వెన్నెల, గోడమీది ట్యూబ్ లైటు, దాని కాంతి తెల్లగా ఉన్నాయి. ఆ గదంతా తెల్ల తెల్లగా, నులి వెచ్చాగా ఉంది.

డబుల్ కాట్ మీద కూర్చున్న అతను, గుమ్మం దగ్గర నిలబడ్డ ఆమె తెల్లని బట్టల్లో ఉన్నారు.

అతను నవ్వాడు, ఆ నవ్వు తెల్లగా ఉంది.

ఆమె నవ్వింది. ఆ నవ్వూ తెల్లగానే ఉంది.

వాళ్ళిద్దరికీ అంతకు ముందు రెండు క్షణాల క్రితం వెన్నెలలో అభిషేకం చేయించినట్టు తెల్ల తెల్లగా మెరిసి పోతున్నారు.

అతను మంచం మీంచి లేస్తూ నవ్వాడు మళ్ళీ గర్వంగా....మృధువుగా... మత్తుగా...ఆమె గుమ్మం దగ్గర్నించి కదలకుండా నవ్వింది సిగ్గుగా... మృధువుగా... మత్తుగా..."ఎందుకు నవ్వుతున్నావు?" అడిగాడతను.

ఆమె జవాబు చెప్పకుండా నవ్వింది, పెదాలు విడీవిడకుండా. అతనామె దగ్గరికి వెళ్ళాడు. ఆమె అతనివైపు వెళ్ళబోయి ఆగిపోయింది.

"ఎందుకానవ్వు?" అడిగాడతను మళ్ళీ, ఆమె భుజాలమీద చేయివేస్తూ...

"ఏం లేదు. మీరెందుకు నవ్వుతున్నారు?"

"పెళ్ళిచూపుల్లో మొదటి సారి నిన్ను చూడగానే ప్రేమించాను. ఈ మెని పెళ్ళి చేసుకుంటే బాగుండునను కున్నాను. నే నను కున్నట్టే పెళ్ళయింది. ఈ సంగతి చెబితే పెళ్ళి చూపుల్లో ప్రేమించారా అని నవ్వుతావేమోనని అనిపించింది. దాంతో నాకు నవ్వొచ్చింది."

"నేను అంతే. మన పెళ్ళి చూపులైన మర్నాడు. ఇంజనీరు గారింటికి వెళ్లానుకాని మీ ప్రస్తావన ఎలా తీసుకురావాలో అర్థం కాలేదునాకు. రెండు మూడు సార్లు ఆంధ్రా ఎలెక్ట్రానిక్స్ అన్నాను. సందర్భం పాడూ లేకుండా. దాంతో ఇంజనీరు గారు గ్రహించారు. మీకు నేను బాగా నచ్చానని? చెప్పారు. ఆ సంగతి మీతో చెబితే ఎలా ఉంటుందా అని ఆలోచిస్తుంటే నవ్వొచ్చింది."

అతను ఇంకోసారి నవ్వాడు.

ఆమె మరో సారి నవ్వింది.

"మొహం కడుక్కో? చీరె మార్చుకో...వాళ్ళొచ్చే టైమైంది."

...ంటిలో వచ్చి

...ళ్ళని ఆమె అడగలేదు. ...తాత్కాలికంగా కాలేజీకి రాగానే ...గ, మళ్ళీ పెళ్ళి చూపులని. ...పెళ్ళి చూపుల కార్యక్రమం ఇంటర్ ...లో ప్రారంభమై, తను బియస్సీ ...కి వచ్చినా నిర్విఘ్నంగా సాగి ...తూనే ఉంది.

...స్సెల్సీ తప్పిన వాడి దగ్గరనుంచి ...బి.ఏ. ప్యాసైన వాడి వరకు చాలా ...మంది వచ్చి చూశారు, వెళ్ళారు. ఒకడికి ...ను ఎత్తుగా కనిపించింది. ఇంకొకడికి ...వుగా కనిపించింది. వేరొకడికి కట్నం ...లేదు. అతడికి తను వచ్చిందికాని ...తని అక్కకి నచ్చలేదు. (ఆవిడ ఎగ ...లేని ఫ్లయింగ్ సాసర్ లా ఉంటుంది.) ...ంకొకడికి అన్నీ వచ్చాయి కాని మళ్ళీ ...గాలేదు. బెటర్ ఛాన్స్ వచ్చి ఆగి ...యినట్టున్నాడు. ఇంకో వెధవకి చదు ...కున్న ఆడాళ్ళమీద నమ్మకంలేదుట. ...ప్పుడొచ్చేవాడు ఎలాంటివాడో, తనలో ...న్ని లోపాలు చూడగలడో!

...త్ రూంలోంచి వచ్చి తనకున్న ...మూడు కొత్తచీరెల్లో ఒకటి తీసుకుని( ...ంతకు ముందు పెళ్ళిచూపుల్లో అదే ...ట్టుకుంది.)లోపలి గదిలోకి వెళ్ళింది.

"ఈ రాళ్ళ నెక్లస్ పెట్టుకుని ఈ ...లుగ్గాజులూ వేసుకో" అంది తల్లిన ...వ్వుతూ.. పక్కింటి నించి బంగారు ...స్తువులు అరువుతేవొద్దని తను లక్షసార్లు ...చెప్పింది. ఆవిడ లక్షసార్లూ తెచ్చింది.

ఆమె నెక్లస్ పెట్టుకుని గాజులు వేసుకుంది. తనకున్న సన్నటి గొలుసు, రెండు గాజులు వచ్చేవాడిని ఆకర్షించలేవని ఆమెకి ఎలాగో తెలుసు.

తండ్రి వచ్చాడు, ఆ రోజే పెద్ద కూతుర్ని మొదటిసారి పెళ్ళి చూపులికి సిద్ధం చేస్తున్నట్టు హడావుడిగా ఉన్నాడాయన.

"ఏమ్మా, రెడీ అయ్యావా?"

ఆమె తలూపింది, ఇక ఆ అబ్బాయి తనని చూడొచ్చునన్నట్టు. "చిన్న వాణ్ణి బజార్లో స్వీట్లూ, హాటూ తెమ్మని పంపించాను." అందావిడ...

"బజారు సరుకులెందుకూ! ఇంట్లో ఏవన్నా చేస్తే బాగుంటుందేమో"

"ఇంట్లో ఏంలేవు. బజారు వెళ్ళి తెచ్చి వండేసరికి చాలా లైమవుతుంది."

"అదీ నిజమే, ఈ మధ్య ఇళ్ళలో చేసిన స్వీట్ల కంటె, బజార్లోవే బాగుంటున్నాయి."

రెండు మూడు పెళ్ళిచూపులవరకూ ఆవిడ ఇంట్లోనే స్వీట్లూవగైరా చేసేది. తర్వాత ఎందుకో మానేసింది. ఆయన కూడా భార్యని ఇబ్బంది పెట్టడం అనవసరమని గ్రహించాడు.

ఆ బియస్సీ ఫైనలియర్ చదువుతున్న అమ్మాయి ఒకే సినిమాలో ఒకేసన్నివేశం ఎనిమిదో సారి చూసింది.

బైట ఆటో ఆగిన శబ్దంవినిపించింది. ఒకటి..రెండు..మూడు..నిముషాలు గడిచాయి

ఆమె గుమ్మం పక్క నించి తొంగి చూసింది. ఓ లావాటి ముసలావిడ(కాబోయే అత్తగారు.. ఎనిమిదో ఆవిడ) సగం కనిపించింది. పెళ్ళికొడుకు కనిపించలేదు. మొహానికి మించిన మీసాలున్న కాబోయే మావగారు (ఎనిమిదో ఆయనే) కనిపించాడు. ఆయన కట్నం నవ్వు నవ్వు తున్నాడు. రిటైర్డ్ ఇంజనీరు భారీకాయం...ఆయన పక్కనే పెళ్ళికొడుకు...కనిపించారు...

తమ్ముడు, అమ్మ ప్లేట్లతో హాల్లోకివెళ్ళారు.. ప్లేట్ల చప్పుడు మధ్య మాటలు.... "ప్రయాణం బాగా జరిగిందా?"

ఆర్టీసీ మీద విమర్శలు...

"ఆటోవాడు ఎంత తీసుకున్నాడు?"

ఆటోవాళ్ళ మానసిక విశ్లేషణ...

"సొంత ఇల్లేనా?"

"అవునండి"

"పిల్లలెంతమంది?" జవాబు తెలిసిన ప్రశ్నే..."

"ఇదే పెద్దది..మిగతావాళ్లు చిన్నవాళ్లు..మా పెద్దబ్బాయి ఇంటర్..రెండోవాడు తొమ్మిదోక్లాసు.. "

"అదృష్టం..ఒకమైనస్‌ని బైటికి పంపిస్తే తర్వాత రెండు ప్లసలూ బైట నించి తెస్తాయి...నాకు బైటనించి తెచ్చేదివీడొక్కడే...మిగతా ఇద్దరు ఆడపిల్లలు.. మాఅమ్మాయిని మా అక్క కొడుక్కిచ్చి చేశాను. కాబట్టి బతికి పోయాను."

సామాజిక, ఆర్థిక దివాలాకో...తనం...

"సర్వీసులోనే ఉన్నారా?, రిటై...య్యారా?"

"నాకు తొంబైఏళ్ళొచ్చేదాకా ...చెయ్యాలని ఉంది. ప్రభుత్వం ఉ...నిస్తే..."

ప్రభుత్వం మీద నైతిక కోపం...కూడిన విమర్శలు...

అంతలో ఆమె వెళ్ళింది. చ...లేదు. ..పక్కింటినించి తెచ్చిన మ...కుర్చీ ఉంది. ఆమె ఆ కుర్చీ...కూర్చుంది. (తల్లికి పక్కింట్లో కుర్చీ...ఎందుకు నచ్చుతాయో ఆమెకి అ...కాదు.) ఎనిమిది కళ్ళ చూపులు...మొహం మీంచి కాళ్ళదాకా వెళ్ళి ఆ...వెనక్కి వచ్చి మళ్ళీ మొహంవద్ద ని...పోవడం ఫీలైందామె.

"ఇప్పుడే బాగా చూసుకో...మొ...మాటపడకు...తర్వాత సరిగ్గా చూళ్ళే...చెబితే బాగుండదు." అన్నాడు రిటై...ఇంజనీరు తనొక్కడే నవ్వుతూ.

ఆమె అతని వైపుచూసింది. త...తవరకు చూసిన మిగతా ఏడుగురి కం...

వచ్చే సంచికలో.....

టి.చంద్రశేఖర్ అజాద్ కథ

## "సింహానికి కోపం వచ్చింది"

...అందంగానూ లేదు.. మరీ ...లేదు.

...కాని మొహంలో ...లేదు.. కొంచెం గుండ్రంగా ...ఇప్పటిప్పుడే. పురోగమిస్తున్న ...ఉంది. ఇప్పుడే ఇంత బొజ్జ ...పెళ్ళయ్యాక మరీ పెరిగి పోతుంది.. ఏమిటో బజార్లో వెళ్ళేట ప్పుడు అందమైన కుర్రాళ్ళు చాలామంది కనిపిస్తారు... పెళ్ళిచూపుల్లో ఒక్కడు కనిపించిచావడు...

అతను ఆమెవైపు చూశాడు.. మరీ పెద్ద అందగత్తె కాదు... తను చూసిన ఇరుగురికంటె గొప్పగానూ లేదు, తక్కు వగానూ లేదు.. పర్వాలేదు.. కొంచెం సన్నగానుంది. పెళ్ళాయ్యాక ఆడాళ్ళకి హఠాత్తుగా వళ్ళొస్తుంటట... ఈమెకీ వస్తుందో, ఏమిటో.. గుండ్రటి మొహం తనకిష్టం.. ఈమెది కోలమొహం.. ఛాతీ కూడా ఏమంత ఎత్తుగా లేదు... మొత్తా నికి సాగిపోయే సెలయేరులా కాకుండా నిద్రపోయే కొలనులాఉంది. ఏమిటో బజార్లో నడుస్తుంటే అందమైన ఆడాళ్ళు చాలామంది కనిపిస్తారు.. పెళ్ళిచూపుల్లో ఒక్కరూ కనిపించరు.

"నీ పేరేమిటమ్మా!" అడిగింది కాబోయే అత్తగారు నవ్వుతూ, ఏడోసారి, ఎనిమిదోసారి చెప్పిందామె.

"ఏం చదువుతున్నావు!"

"బియస్సీ ఫైనలియర్..."

"పాటలొచ్చా"

"రావు"

"వంటచేయడం?"

"వచ్చు"

"ఒకసారి అటూ ఇటూ నడు వమ్మా"

నడిచిందామె, ఎనిమిది కళ్ళ చూపులు తనకాళ్ళమీద...

"మావాడు ఎమ్మెస్సీ ఎలెక్ట్రానిక్స్... ఆంధ్రా ఎలెక్ట్రానిక్స్‌లో ఉద్యోగం చేస్తు న్నాడు" చెప్పాడో ముసలాయన ఏడో సారి...

"మా బావగారి మేనల్లుడి పెద్ద తమ్ముడి బావమరిది ఆ కంపెనీలోనే చేస్తున్నాడు" అన్నాడామె తండ్రి

"ఓహో... కనుక్కుంటాను"

ఆమె ఎవరివైపు చూడకుండా తన పాదాలవైపు చూసుకుంటోంది. అతను ఆమె మొహం వైపే చూస్తున్నాడు రెండు క్షణాలకోసారి....

"ఇకనువ్వువెళ్ళొచ్చమ్మ" అన్నాడు తండ్రి. ఆమె వెళ్ళిపోయింది...

తర్వాత కొద్దిసేపు మామూలు మాటలు.... చివరికి కుర్చీలు జరిపిన చప్పుడు...

"ఏ సంగతీ ఇంజనీరు గారితో చెబుతాం" అన్నాడు ముసలాయన నవ్వుతూ.

ఆమెతండ్రి . కేసినవ్వునవ్వాడు, వార్తల కోసం తెలుగు సమాచారం కొనుక్కున్నవాడిలా.

రెండు నిమిషాల తర్వాత ఆటో వెళ్ళిన శబ్దం వినిపించింది తల్లి, తండ్రి లోపలికి వచ్చారు. ఆమె వాళ్ళ దగ్గరికి వెళ్ళలేదు, పక్కింటివాళ్ళ రాళ్ళ నెక్లెసు, గాజులు తీసిబల్ల మీదపెట్టి, అంతకు ముందు విప్పేసిన చీరె కట్టుకుంటోంది.



"ఏం చెప్పారు వాళ్ళు!" అడిగిం దావిడ.

"నువ్వునాపక్కనే ఉన్నావుగా... మళ్ళీ ఇదేంప్రశ్న?"

"ఆ ముసలాయనతో రోడ్డుకవతల ఏదో మాట్లాడారుగా"

"ఆయన నాతో ఏం మాట్లాడ లేదు... ఇజనీరుగారితో మాట్లాడాడు. నేనివతలికి వచ్చాను"

అరగంట తర్వాత రిటైర్డ్ ఇంజ నీరు స్కూటర్‌మీద వచ్చాడు. ఆయన రిటైరైన తర్వాత ఇప్పటికి పన్నెండు పెళ్ళిళ్ళు చేయించాడు. పెళ్ళి చేయిం చడం సత్కాలక్షేపం... పైగా ప్రజా సేవ. అదీగాక బోళ్ళంత పుణ్యం కూడా వస్తుం దని ఆయనకో గట్టి దురభిప్రాయం ఉంది. హేపీగా తిరిగే తనకి తెలిసిన కుర్రాళ్ళకీ, కుర్రాళ్లని ఓరగా చూసే ఆడపిల్లలకి ఆయన పెళ్ళి సంబంధాలు చూస్తుంటాడు.

"మా ఇంటికి వచ్చేముందు వాళ్ళు నాదగ్గరికి వచ్చారు... అన్నీ చెప్పారు"

"ఇంజనీరుగారికి కాఫీ తీసుకురా..." అన్నాడాయన. ఆవిడ వెళ్ళింది, తన కూడఉండటం వాళ్ళికిష్టం లేదని ఆవిడకి తెలుసు.

"ఎంతలో ఉన్నారు వాళ్ళు!"

"ఇరవై వేలు... పది తులాలబం గారం.."

"అంతడబ్బు నాదగ్గరెక్కడుంది?"

"ఏదో రకంగా సంపాదించాలి... తాత్సారం చేస్తే లాభం లేదు" అన్నాడు ఇంజనీరు, వయసు మీరితే కట్నం పెరు గుతుందని పరోక్షంగా హెచ్చరిస్తూ..

"ఇరవై వేలంటే కష్టం... పది, పదిహేనైతే పర్వాలేదు"

"కుదరన్నారు... అమ్మాయి బాగుందని తగ్గించారుట"


"తగ్గించే ప్రతి వాడు ఇదే మాట చెబుతాడు"

ఆమె గుమ్మంచాటున నిలబడి వింటోంది, పాతబడిన మాటలన్నీ...

"పదిహేనువేలు, ఐదుతులాల బంగా రానికి వప్పిస్తాను... మీరు రెడీయేనా?"

"ఆలోచిస్తాను..."

"ఆలోచించడం ఏమిటి! ఏదో మానవాళికి మహాసేవ చేస్తున్నట్టు...



ాతురు పెళ్ళి... కట్నం ఇచ్చుకోక
ేదు"

"సరే... అంతకంటె పైసా ఇవ్వ
ు..."

వాళ్ళ సంభాషణ పూర్తవడం గమ
ించి ఆవిడ మంచి నీళ్ళు, కాఫీ తెచ్చింది..
ంజనీరు కాఫీతాగి వెళ్ళి పోయాడు.

"ఏం చెప్పాడాయన!" అడిగిందా
ఏం తెలీనట్టు.

"ఇరవై వేలు, పది తులాల బంగారం
డిగారుట... నేను పదిహేను.. ఐదు
ులాలిస్తానని చెప్పాను" అన్నాడాయన
ామె అంతావిన్నదని తెలిసికూడా.

" ఈ సంబంధం కుదిరితే బాగుణ్ణు.
ాబ్బాయి బాగానే ఉన్నాడు. మంచి
ఉద్యోగమే చేస్తున్నాడు..." అందా
ిడ ఎనిమిదోసారి. ఆయన నవ్వాడు,
పెళ్ళిచూపుల కొచ్చిన ప్రతివాడు భార్యకి
నచ్చు తున్నందుకు.

వారం తర్వాత ఇంజనీరు కబు
రుచేశాడు. పద్దెనిమిది వేలు, ఎనిమిది
తులాలకి ససేమిరా తగ్గమని చెప్పారని.
ఆయన ఆ సంబంధం వదిలేశాడు. ఆవిడ
నిరాశ పడింది, తన కర్మ ఇలాతగలడిం
దని. ఆ బియస్సీ ఫైనలియర్ అమ్మాయి
ఏదో దినపత్రికలో వరకట్నం నశించాలని
శపిస్తూ విచిత్ర వ్యాసం రాసింది.

ఒక సంవత్సరం గడిచింది. ఇంకో
నలుగురు యువకులు ఆమెని చూశారు..
వెళ్ళారు... ఆమె బియస్సీ ప్యాసైంది.
ఏం తోచక వీధి మలుపులో ఉన్న సుమిత్రా
కమర్షియల్ టైప్ ఇన్‌స్టిట్యూట్‌లో టైప్
రైటింగ్ నేర్చుకుంటోంది.

ఆయన సంబంధాలు చూస్తూనే
ఉన్నాడు. తనెంత కట్నం ఇవ్వగలనో
చెబుతూనే ఉన్నాడు. ఆవిడ పెళ్ళి చూపు
లప్పుడు హడావుడి పడుతూనే ఉంది.
ఏదో ఒకటి కుదరక పోతుందా అని
ఆశగా ఎదురు చూస్తూనే ఉంది.

ఆరోజు సాయంత్రం వచ్చాడు ఇంజ
నీరు. ఆవిడ కాఫీ ఇచ్చింది, తాగాడు.

నీకో మంచి శుభవార్త... కిందటేడు
మనమ్మాయిని చూసెళ్ళలేదూ...ఆంధ్రా
ఎలక్ట్రానిక్స్ కంపెనీ కుర్రాడు... అతని
తండ్రి మళ్ళీ కబురు చేశాడు"

"ఎందుకూ ఏడాది తర్వాత...!"

"ఇప్పటికైనా మిరు గుర్తొచ్చాం,
సంతోషించండి... పదిహేను వేలు, ఐదు
తులాల బంగారానికి రెడీయేనట.. నీతో
చెప్పమన్నారు...."

"ఇప్పుడింత హఠాత్తుగా మాసం
బంధం ఎందుకు గుర్తొచ్చిందో"

"అది నేనడగలేదు... ఆయనచెప్ప
లేదు. ఆ ప్రశ్నలన్నీ మన కనవసరం...
మనమ్మాయికి భర్తకావాలి... వాళ్ళకి
కట్నం కావాలి"

"ఈ ఏడాదిలో ఎంత మంది ఆడ
పిల్లల్ని చూశారో..."


"నువ్వుమాత్రం చూడలేదూ,
వెయ్యినూట పదహార్లకి ఐయ్యేయస్‌వాడు
దొరుకుతాడేమోనని..."

"సర్లె, సర్లె...ఏడాదిక్రితం కట్నం
చాలదని వెళ్ళినవాడు ఇప్పుడెందుకు ఒప్పు
కున్నాడు!"

"ఊరికే సాగదీయకు, ఇది తాడు
ముక్క వ్యవహారం... రబ్బరుముక్క
కాదు...నీ ఇష్టమో కాదో తేల్చిచెప్పు..."

ఆయనలోపలికి వెళ్ళి భార్యతో






చెప్పాడు... ఆవిడ వెంటనే ఒప్పు
కుంది. అమ్మాయికి పెళ్ళికళ
వచ్చేసిందని చెప్పి, సందార్భానుగుణంగా
ఓపాతసామెత కూడా చెప్పింది. ఆయన
బైటికి వచ్చాడు.

"సరే.. మీఇష్టం... మీలాంటి
పెద్దవాళ్ళు చెబితే కాదన కూడదు...
తాంబూలాల రోజున మనం అనుకున్నంతా
ఇస్తాను... తర్వాత మళ్ళీ పేచీ పెట్టొద్దు!
చెప్పండి"

"అన్నీ నేను చూసుకుంటానుగా..
పేచీపెడితే పోలీసులతో చెప్పమా!"
అన్నాడు రిటైర్డ్ ఇంజనీరు లేస్తూ.

పెళ్లినిశ్చయమై పోయింది. శుభలేఖ
రాయించారు. తాంబూలాలు తీసుకు
న్నారు.. పెళ్ళి తీరా నిర్ణయించారు..
ఆయన పదిహేనువేలు... ఐదు తులాల
బంగారం ఇచ్చాడు. ఆ బంగారంతో పెళ్ళి
నాటికి అమ్మాయికి గాజులు చేయిస్తానని
వియ్యంకుడు హామీ ఇచ్చాడు. ఆయన్ని
బావగారూ, ఆవిడని అక్కగారూ ఆప్యా
యంగా రిఫర్ చేస్తూ మాట్లాడాడు
కూడా.

ఆ రోజు రాత్రికి పెళ్ళి... ఆయన
ఇంట్లో, ఇంటిముందు కోలాహలం...
హడావుడి. .. షామియానా, పట్టుచీ
రెలు... భజంత్రీలు, పిల్లలఅల్లరి, పేకలు,
నవ్వులు...

"పెళ్ళికొడుకుని పీటలమీదికి రమ్మ
నండి" బ్రాహ్మడు చెప్పాడు.

"రాడుట... అతని పెద్ద చెల్లెలు
చెప్పింది"

"ఎందుకుట?" గాభరాగా అడి
గాడు ఆమె తండ్రి.

"ఆవిడకి ఆడపడుచు కట్నం వెయ్యి
నూటపదహార్లు ఇస్తే తప్ప అన్నగార్ని
పీటల మీదికి పంపదుట"

"పదిహేనువేలు, ఐదుతులాల
బంగారం ధారపోశాను కదా... ఇప్పుడిదే
మిటి?"

"ఆటలో అరటిపండు"

"ఇప్పటికిప్పుడు వెయ్యినూటపద
హార్లు ఎక్కడినించి తేవాలి?"

"మాకేంతెలీదు... గంగలో
దూకు... రైల్లో అంత దూరం
వెళ్ళి దూకటం కష్టమను కుంటే
గోదాట్లో కలిసిపో..."

"అమ్మాయికి బుద్ధి లేకపోతే పెళ్ళి

... ఎల్లిప్పు ఏదో

... " అన్నాడాయన

"... ట్లాడకండి, బాగుం

..." అంగాదావిడ మెల్లిగా.

"కట్నం, లాంఛనాలప్పుడు అడవ ... కట్నం ప్రసక్తే రాలేదు. ఇప్పటి ... సృష్టించారు ఈ ఉపద్రవం..."

"పోనిద్దురూ... నడుం వరకూ దిగాం... మెడదాకా దిగడానికి భయ మెందుకు?"

"ఇలా బాధ పెట్టి గుంజేవాళ్ళు బాగు పడరు. భగవంతుడు అన్నీ చూస్తూనే ఉంటాడు."

"పెళ్ళి పందిట్లో ఏం మాటలు?"

ఆయన వియ్యంకుణ్ణీ, ఆయన భార్యనీ, వాళ్ళిద్దర్నీ పుట్టించిన వాళ్ళని వాళ్ళిద్దరూ పుట్టించిన వాళ్ళని తిట్టు కుంటూ వెయ్యినూట పదహార్లు తెచ్చి తన కూతురి కాళ్ళే ఆదపడుచుకి పంపించాడు, కొత్తచీర, రవికె గుడ్డతో సహా... నవ్వుతూనే...

తర్వాత ఆయన మళ్ళీ భార్యని పక్కకి తీసుకెళ్ళి అన్నాడు.

"వెయ్యినూట పదహార్లకి ఇంతరా ద్ధాంతం చేసినవాళ్ళు, మన బంగారంతో గాజులు చేయిస్తారని నాకేం నమ్మకం లేదు."

"చేయించే ఉంటారు.."

"నాకేం నమ్మకంలేదు. చదివింపు లప్పుడు ఇస్తేసరే... లేకపోతే నిలదీస్తాను"

"వద్దొద్దు... పెళ్ళిపందిట్లో గొడవ దేనికి"

"నువ్వు ప్రతిదానికీ ఇంతే"

ఆవిడ మాట్లాడలేదు.

పెళ్ళి కొడుకు పీటల మీదికి వచ్చాడు. నెత్తిమీద బెల్లం, జీలకర్ర, తెరపట్టడం, మంగళ సూత్రధారణ, చదివింపులు, అన్నీ సజావుగా సక్రమంగా ముగిశాయి. గాజు లకోసం ఆమె, ఆమె తల్లి దండ్రులు ఎదురుచూశారు కాని అవిరాలేదు. భోజ నాలయ్యాయి. ఆయన వియ్యంకుడి దగ్గరికి బయల్దేరాడు.

పెళ్ళిపందిట్లో ఇంకో మూల....

"ఈ ముష్టి వెయ్యిన్నూట పదహార్లు తీసుకోవడం మాకిష్టం లేదు పిన్నీ... అన్నపెళ్ళి కోసం బొంబే నుంచి వచ్చిం దది. మా వాడే దాన్ని ఒప్పించాడు, ఆడ పడుచుకట్నం అడగమని" చెప్పింది వియ్యపురాలు పక్కనున్న ఓ ముసలావి డతో.

"చెల్లెలి మీద అభిమానం... పెళ్ళ ప్పుడు ఇవ్వకపోతే ఇంకెప్పుడిస్తారు?"

"బాగాచెప్పారు"


"ఇందాక విడిదింటికి లడ్లు పంప లేదు. పొద్దునెప్పుడో చేసిన చద్ది బజ్జీలు పంపారు, అయినా మేం అవన్నీ అడి గామా?" అడిగింది వియ్యపురాలు.

"పెద్ద మనసు కాబట్టి ఊరుకు న్నారు... ఇంకోళ్ళయితేనా," అంది ముసలావిడ. పెళ్ళి కొడుక్కి ఏమీ చదివించ నందుకు ఆవిడకి లోపల గిల్టీగా ఉంది. వియ్యపురాల్ని సమర్థిస్తే ఆ గిల్టీ నెస్ తగ్గుతుందని అనుకుంటోంది.

"ఈ దిక్కుమాలిన సంబంధం నాకిష్టం లేదు పిన్నీ... పైసాపైసా చూసుకునే వాళ్ళతో వియ్యమేమిటి?








ఇంజనీరుగారి మాట తీసెయ్యలేక ఒప్పు కున్నాను"

"మీరు తలుచుకుంటే బంగారం లాంటి సంబంధం దొరికేది"

"ఈ ఏడాది నాలుగైదు సంబంధాలు చూశాం... కట్నం బాగానే ఇస్తామన్నారు కాని ఒక్క దానికీ చన్నూ, చంకా సరిగ్గాలేవు - అందుకని ఈ సంబంధానికి ఒప్పుకున్నాం..."

"సర్దుకుపోవాలి.. అన్నీకుదరాలంటే ఎలా?" అంది ముసలావిడ. వియ్యపు రాలు ఏదోపనిమీద లేచి వెళ్ళింది.

వియ్యంకుడిని ధాటిగా అడుగుదా మనే వచ్చాడాయన. కాని తీరావచ్చాక మాట పెగల్లేదు...

"గాజులు....." గొణిగాడాయన.

"అరె, ఆసంగతే మీతో చెబుదామను కున్నాను. మర్చిపోయాను... బంగారం మా కంసాలి పర్బ్రహ్మంకి ఇచ్చాం.. పెళ్ళి నాటికి గాజులు చేసిస్తానన్నాడు... మీ అల్లుడు రోజూ ఆయన దగ్గరికి వెళ్ళి రావడమే.... చివరికి ఏం చేశాడో చూశారా ఈ క్షణం వరకు ఇంకా గాజులు పూర్తికాలేదు.

"సర్లెండి.... ఇవాళకాక పోతే రేపు తయారు చేసిస్తాడు...."

"మంచిమాట చెప్పారు... మీమ నసు నాకు తెలీదూ" అన్నాడు వియ్యం కుడు నవ్వుతూ.

"ఇంకోముఖ్యమైన విషయం చెబు దామని వచ్చాను...."

"చెప్పండి..."

"వెళ్ళయిపోయింది... అదికాస్తా అయిపోతే...."

"శోభనమా ఇప్పుడేం కుదర్దు"

"అలా అంటే ఎలా బావగారూ, ఈ వారంలోనే మంచి రోజు చూసి...."

"మంచిరోజు కాదు సమస్య... మా వాడి మిత్రుడు..."

"ఏమన్నాడుతను! భోజనం బాగా లేదన్నాడా! మర్యాదలు సరిగ్గా లేవ న్నాడా? రాత్రిపేక ముక్కలు తెమ్మంటే మా చిన్నాడు తెచ్చిచ్చాడే" అన్నాడా యన, పెద్దకొడుకు తన అల్లుడి ఇంకో మిత్రుడి బార్ చూపించాడనే సంగతి చెప్పకుండా "అదేంకాదు... మావాడి

[illegible] ఇస్తానని [illegible] ఇప్పుడు [illegible] నిలబెట్టుకున్నాడు. [illegible] స్కూటర్ చూసి మీ అల్లుడు [illegible]పోతున్నాడు..."

"ఎందుకండీ స్కూటర్లు? పేపర్లలో యాక్సిడెంట్లు చదువుతుంటే రోడ్డు మీదకి వెళ్ళడానికే భయం వేస్తోంది" అన్నాడాయన ఇవ్వనని చెప్పలేక, తర్వాత ఇస్తానని మాటివ్వలేక.

"ఏమో నేనెంత చెప్పినా వాడు వినడంలేదు. స్కూటరనే కలవరిస్తున్నాడు. కట్నం, బంగారం, లాంఛనాలు కరెక్టుగానే ఇచ్చారు, పెళ్ళి బాగానే చేశారు, ఇప్పుడు స్కూటర్ అడగడం బాగుండదని ఎంత చెప్పినా వినడం లేదు, కావాలంటే మీరే వెళ్లి మాట్లాడి రండి"

ఆయన వెళ్ళాడు... పెళ్ళికొడుకు పెళ్ళికొడుకులాగానే ఉన్నాడు. ఆరోజే గీసిన గడ్డం, తలంటుకున్న జుట్టు, కిందికి వాలిన దుబ్బుమీసాలు, తెల్లలుంగీ... మంచం మీద పడుకుని వీక్లీ చదువుతున్నాడు.

"మీరు... స్కూటర్... అడిగారని... మీనాన్న చెప్పారు.."

అగాడాయన- అల్లుడితో మొదటిసారి స్కూటర్ గురించి మాట్లాడి వచ్చినందుకు తనని తానే శపించుకున్నాడు..

"మా నాన్న మాటల్లో అబద్ధమేం లేదు... నేను స్కూటర్ అడిగాను... నాకోసంకాదు, మీ అమ్మాయికోసం...".

"ఇప్పటికే చాలా ఖర్చయింది. పెళ్ళికి నలభై వేలవుతుందను కున్నాను.. యాభై వేలయింది"

"స్కూటర్ ఇస్తే ఇంకోపదిహేను వేలవుతుంది. అంతేగదా"

ఆయన అల్లుణ్ణి బతిమలాడదామను కున్నాడు కాని, పెద్దచెల్లెలు చెప్పిందని పీటల మీదికి రానివాడు, కాబోయే భార్య గాజుల గురించి కన్వీనియెంట్‌గా మరిచిపోయిన వాడు, తన గోడు విన డని గ్రహించాడు.

ఆయనో డబ్బున్న మిత్రుడి దగ్గరికి వెళ్ళాడు, అప్పుతెచ్చారు, అతనా సాయంత్రము కొత్త స్కూటర్ కొనుక్కున్నాడు. తండ్రి అలా నానా అవస్థలు పడటం ఆమె గమనిస్తూ, గ్రహిస్తూనే ఉంది.

మూడు రోజుల తర్వాత శోభనానికి ముహూర్తం పెట్టించారు ఆయన, వియ్యంకుడు, బ్రాహ్మడు కూర్చుని, అంతకు ముందేమీ జరగనట్లు.

ఆగది గోడలుతెల్లగా ఉన్నాయి.

మెల్లిగా, మెత్తగా తిరుగుతున్న సీలింగ్ఫాను తెల్లగా ఉంది.. డబుల్‌కాట్ మీదున్న దుప్పటి తెల్లగాఉంది. పక్క స్టూలు మీద తెల్ల సాసరులో నిలబడ్డ పాలగ్లాసు తెల్లగా ఉంది. పక్క మీద మల్లెపూలు తెల్లగా ఉన్నాయి.


కిటికీ లోంచి పడుతున్న వెన్నెల, గోడ మీది ట్యూబులైటు, దాని కాంతి తెల్లగా ఉన్నాయి.

ఆ గదంతా తెల్లతెల్లగా మలివెచ్చగా ఉంది.

డబుల్ కాట్ మీద కూర్చున్న అతను, గుమ్మం దగ్గర నిలబడ్డ ఆమె తెల్లని బట్టల్లో ఉన్నారు.

అతను నవ్వాడు, ఆనవ్వు తెల్లగా ఉంది.





ఆమె నవ్వింది, ఆ నవ్వూ తెల్లి గానే ఉంది.

వాళ్ళిద్దరికీ అంతకు ముందు రెండు క్షణాల క్రితము వెన్నెలలో అభిషేకం చేయించినట్టు తెల్ల తెల్లగా మెరిసిపోతు న్నారు.

అతను మంచంమీంచి లేస్తు నవ్వాడు మళ్ళీ, గర్వంగా.. మృదువుగా... మత్తుగా...

ఆమె గుహ్యం దగ్గర్నించి కదల కుండా నవ్వింది మళ్ళీ, సిగ్గుగా... మృదు వుగా... మత్తుగా.

"ఎందుకు నవ్వుతున్నావు!" అడి గాడతను.

ఆమె జవాబు చెప్పకుండా నవ్వింది, పెదాలు విడీ విడివడ కుండా. అతనామె దగ్గరికి వెళ్ళాడు.. ఆమె అతని వైపు కెళ్ళబోయి ఆగి పోయింది.

"ఏందుకానవ్వు!" అడిగాడు తను మళ్ళీ, ఆమె భుజాల మీద చేయివేస్తూ..

"ఏం లేదు.. మీరెందుకు నవ్వుతు న్నారు?"

"పెళ్ళి చూపుల్లో మొదటి సారి న్ను చూడగానే ప్రేమించాను. ఈమెని పెళ్ళిచేసు కుంటే బాగుండుసను కున్నాను. నేవను కున్నట్టే పెళ్ళయింది. ఈ సంగతి చెబితే బాగుండునను కున్నాను. నేననుకు న్నట్టే పెళ్ళయింది. ఈ సంగతి చెబితే పెళ్ళి చూపుల్లో ప్రేమిచారా అని నవ్వు తావే మోనని అనిపించింద. దాంతో నాకు నవ్వొచ్చింది"

"నేనూ అంతే.. మన పెళ్ళి చూపు లైన మర్నాడు ఇంజనీరుగారింటికి వెళ్ళాను కాని మీప్రస్తావన ఎలా తీసుకు రావాలో అర్థం కాలేదు నాకు. రెండు మూడు సార్లు ఆంధ్ర ఎలెక్ట్రానిక్స్ అన్నాను, సందర్భం పాడు లేకుండా. దాంతో ఇంజనీరు గారు గ్రహించారు. మీకు నేను బాగా నచ్చానని చెప్పారు. ఆసం గతి మీతో చెబితే ఎలా ఉటుందా అని ఆలో చిస్తుంటే నవ్వారు. ఆ సంగతి మీతో చెబితే ఎలా ఉటుందా అని ఆలో చిస్తుంటే నవ్వొచ్చింది.

అతను ఇంకోసారి నవ్వుతూ, ఆమె భుజాల మీద వేసిన చేతుల్ని కిందికి జార్చాడు.

ఆమె మరోసారి నవ్వుతూ అత నికి దగ్గరగా వచ్చి హత్తుకు పోయింది. ఎవరు చెబుతారు వాళ్ళతో, నవ్వకండి, ఇది విషాదమని?


కాకాని చక్రపాణి & వి.నాగరత్నకుమారి రాసిన

"మొగలి-మల్లె" కథ

ఫిబ్రవరి 'జ్యోతి'లో......




## ఫీచర్స్...ఫీచర్స్......

- రాజకీయాలలో గుణపాత్రాలు
- ఉపేంద్రను 'అన్న' కత్తిరిస్తారా?
- చాట్లతో ఇంటర్వ్యూ
- తెరవెనుక తారల గాధలు
- నందివాడభీమారావు 'భీముఖండం'
- రచయిత్రులతో కాసేపు...
- 1990లో గ్రహగతులు